**ఓటర్లకు అవగాహన**

ఓటర్లకు అవగాహన కల్పించడంలో సామాజిక మాధ్యమాలను సమర్థంగా వినియోగించుకున్నందుకు తెలంగాణకు కేంద్ర ఎన్నికల సంఘం రెండో ర్యాంక్‌ను ఇచ్చింది. జార్ఖండ్ తొలి ర్యాంక్ సాధించింది.

nipuna
Every Wednesday Free Supplement
8 జనవరి 2025
పేజీలు 8

## అంతర్జాతీయం

**యూఎన్ఎస్‌సీ**

- సోమాలియాలో శాంతి పరిరక్షణ కోసం ఒక మిషన్‌ను ప్రారంభించాలని భద్రతామండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

**చైనా**

- ప్రపంచంలో అత్యంత వేగంగా వెళ్లే హైస్పీడ్ ట్రైన్ ప్రొటోటైప్‌ను చైనా ఆవిష్కరించింది. సీఆర్450 పేరుతో ప్రవేశపెట్టిన



ఈ రైలు గంటకు 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.

**యునిసెఫ్**

- దేశంలో మొత్తం 800 మిలియన్ల చిన్నారులకు 275 మిలియన్ల చిన్నారులు సీసపు కాలుష్యానికి లోనవుతున్నారని యునిసెఫ్ నివేదికను అందించింది. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ప్రభావం ఉందని వెల్లడించింది.

**యూఎన్‌జీఏ**

- సైబర్ నేరాలను అడ్డుకొనేందుకు ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ఒక ఒప్పందాన్ని ఆమోదించింది. 2025లో సంతకాలు ప్రారంభమవుతాయి. వియత్నాంలోని హనోయ్‌లో ఈ కార్యక్రమం ఉంటుంది. 40 దేశాలు సంతకం చేసిన 90 రోజుల తర్వాత ఇది అమల్లోకి రానుంది. సైబర్ నేరాలను అడ్డుకొనేందుకు ప్రతి దేశం తప్పనిసరిగా ఈ ఒప్పందాన్ని అమలు చేయాలి. ప్రతి దేశం ఈ నేరాల అదుపునకు చట్టాలు చేయాలి. అలాగే ఇతర దేశాలతో ద్వైపాక్షికంగా ఒప్పందం కూడా కుదుర్చుకోవచ్చు.

**భూపరివేష్టిత దేశాలు**

- సముద్ర తీరం లేని దేశాలను భూ పరివేష్టిత దేశాలు అంటారు. ఈ దేశాల అభివృద్ధికి 2024-34 దశాబ్దంలో కార్యాచరణ చేపట్టాలని ఐక్యరాజ్యసమితి సాధారణ సభ నిర్ణయించింది. ఐదు ప్రధాన లక్ష్యాలను ప్రకటించారు. వీటిని సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారు.

**సూర్యకిరణ్**

- భారత్, నేపాల్ మధ్య సూర్య కిరణ్



పేరుతో సైనిక విన్యాసాలు డిసెంబర్ 31న ప్రారంభమయ్యాయి. జనవరి 13 వరకు కొనసాగుతాయి. నేపాల్‌లోని సల్జిహందీలో వీటిని నిర్వహిస్తున్నారు.

**యూరోపియన్ యూనియన్**

- స్మార్ట్ ఫోన్స్, ట్యాబ్స్, కెమెరాలకు అన్నింటిని కలిపి ఒకే తరహా చార్జర్ వినియోగించాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయించింది. ఇది డిసెంబర్ 28 నుంచి అమల్లోకి వచ్చింది.

**జపాన్**

- 2035 నాటికి హరిత వాయు ఉద్గారాలను 60 శాతం తగ్గించాలని జపాన్ లక్ష్యంగా ప్రకటించింది. 2013 సంవత్సరం నాటి ఉద్గారాల్లో ఈ తగ్గింపు ఉండనుంది.

**రష్యా**

- నల్ల సముద్రంలో చమురు ఒలికిపోవడంతో రష్యా ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఇదే కారణంతో 2024 ప్రారంభంలో ట్రినిడాడ్ టొబాగోలోనూ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

**బెల్జియం**

- డిస్పోజబుల్ ఈ-సిగరెట్లను పూర్తిగా నిషేధించాలని బెల్జియం నిర్ణయించింది. ఈ తరహా నిర్ణయం తీసుకున్న తొలి యూరోపియన్ దేశం ఇది.

## జాతీయం

**కాగ్ డిజిటల్ సాంకేతికత**

- ప్రభుత్వ పథకాల ప్రభావంపై అంచనా వేసేందుకు భారత కాగ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. కొత్త డిజిటల్ టూల్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనికి ఓపెన్ డేటా కిట్ అని పేరు పెట్టారు. పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు దీన్ని అందుబాటులోకి తెచ్చింది. సర్వే రూపంలో సమాచారాన్ని సేకరిస్తుంది. ఇప్పటికే బీబీనగర్, మంగళగిరిలోని ఎయిమ్స్‌లలో సమాచారాన్ని సేకరించింది.

**అద్దాల వంతెన**

- దేశంలో సముద్రంపై తొలి అద్దాల వంతెనను తమిళనాడులో ఏర్పాటు చేశారు. కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహాలను ఇది అనుసంధానం చేస్తుంది. విగ్రహానికి 'స్టాచ్యూ ఆఫ్ విజ్డమ్' అని పేరు పెట్టారు.



**రాష్ట్రపర్వ్**

- రక్షణ రంగంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు రాష్ట్రపతి పర్వ్ వెబ్‌సైట్‌తో యాప్‌ను రక్షణ మంత్రిత్వ శాఖ ఆవిష్కరించింది. రక్షణ రంగానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని కూడా ఇందులో అందుబాటులో ఉంచారు.

## తెలంగాణ

**మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో**

- మెట్రో రెండో దశలో భాగంగా మేడ్చల్, శామీర్‌పేట వరకు రైలు కారిడార్లను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్గాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను రూపొందించనున్నారు. మెట్రో రైలు రెండు భాగాల్లో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే నిర్ణయించింది. 'బి' భాగంలో శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ప్రతిపాదించారు. ఈ భాగంలోనే మేడ్చల్, శామీర్‌పేట కారిడార్లను కూడా చేర్చి కేంద్రానికి పంపాలని తాజాగా



రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**నాస్ ఫెలోషిప్**

- నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు జాతీయ వ్యవసాయ శాస్త్రాల సంస్థ ఫెలోషిప్‌నకు ఎంపికయ్యారు. వ్యవసాయ, మత్స్య రంగాలకు అందించిన సేవలకు ఆయనను ఎంపిక చేసినట్లు నాస్ వెల్లడించింది. రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో ఆయన సంయుక్త సంచాలకునిగా పనిచేసి పదవీ విరమణ పొందారు.

**పోలీస్ లోగో మార్పు**

- తెలంగాణ పోలీస్ లోగో ఇప్పుడు కొత్త రూపంలో ఉంటుంది. పదేండ్ల పాటు తెలంగాణ స్టేట్ పోలీస్ అని ఉండగా స్టేట్ అనే పదాన్ని తొలగించి తెలంగాణ పోలీస్‌గా మార్చారు. లోగో మార్పుతో పాటు బ్యాడ్జీలు, క్యాప్‌లు, బెల్టులను కూడా తిరిగి రూపొందించారు. ఈ మార్పు కోసం బడ్జెట్‌ను హోంశాఖకు పంపి, కొత్త లోగోలు అన్ని పోలీసులకు పంపిణీ చేశారు.

**ఓటింగ్‌లో వెనుకబడ్డ హైదరాబాద్**

- 2024లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో మూడో అతి తక్కువ ఓటింగ్ హైదరాబాద్‌లో నమోదయ్యింది. దేశం మొత్తం మీద అతి తక్కువ ఓటింగ్ జరిగిన మిగతా రెండు లోక్‌సభ నియోజకవర్గాలు బీహార్‌లోని నెవాడా, పాట్నాలోని సాహిబ్.

**మహిళా ఉపాధ్యాయ దినోత్సవం**

- జ్యోతిబా పూలే సతీమణి, బాలికల విద్య కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సావిత్రీబాయి 1831, జనవరి 3న జన్మించారు.

## ఆర్థికం

**ఫసల్ బీమా యోజన**

- ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత బీమా పునర్నిర్మించిన పథకాలను కొనసాగించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. 2025-26 వరకు ఈ పథకాల అమలును పొడిగించారు. 2021-22 నుంచి 2025-26 వరకు ఈ పథకాల అమలుకు రూ. 69,515 కోట్లు కేటాయించారు.

**ఆర్థిక రంగంలో నైతికత**

- ఆర్థిక వ్యవస్థలో నైతికత పెంపునకు కృత్రిమ మేధను వినియోగించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇందుకు ఎనిమిది మందితో ఒక కమిటీని నియమించింది. దీనికి ఐఐటీ బాంబే ప్రొఫెసర్ పుష్పక్ భట్టాచార్య నేతృత్వం వహిస్తారు.

## సైన్స్ అండ్ టెక్నాలజీ

**స్పేడెక్స్ ఉపగ్రహాలు**

- అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసే పరిజ్ఞానాన్ని ఇస్రో సాధించింది. చైనా, రష్యా, అమెరికా తర్వాత ఈ పరిజ్ఞానం కలిగిన దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న ఈ ప్రయోగాన్ని చేపట్టింది. పీఎస్ఎల్వీ-60 వాహక నౌకను దీనికి వినియోగించింది.

**నాసా**

- అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ సూర్యుడికి అతి సమీపంలోకి వెళ్లింది. మానవుడు ప్రయోగించిన ఒక వస్తువు, సూర్యుడికి సమీపంలోకి వెళ్లడం ఇదే ప్రథమం. 2018లో దీన్ని ప్రయోగించగా సుమారు 7,00,000 కిలోమీటర్లు ప్రయాణించి సూర్యుడికి అతి సమీపంలోకి వెళ్లింది.



**సంస్కరణల సంవత్సరం**

- 2025ను రక్షణ రంగం 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించింది. త్రివిధ దళాలను సాంకేతికంగా మరింత అధునాతనాన్ని దక్కించుకునేలా కృషి చేయనున్నారు.

**హరిత వాయు ఉద్గారాలు**

- హరిత వాయు ఉద్గారాలను తగ్గించాలని భారత్ చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. 2019తో పోలిస్తే 2020లో 7.93% ఉద్గారాలు తగ్గాయి. ఈ మేరకు యూఎన్ క్లైమేట్ చేంజ్ ఆఫీస్‌కు దత్తాంశాన్ని సమర్పించింది. 2005తో పోలిస్తే 2020 నాటికి కార్బన ఉద్గారాల తీవ్రత 36 శాతం తగ్గింది.

## క్రీడలు

**ధ్యాన్ చంద్ ఖేల్ రత్న**

- ఈ ఏడాది మను భాకర్, గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్‌లకు ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డ్ దక్కింది.

**అర్జున అవార్డ్**

- అథ్లెటిక్స్- జ్యోతి ఎర్రాజి, అన్ను రాణి
- బాక్సింగ్- నీతు, సావెట్టి
- చెస్- వంటికా అగర్వాల్
- హాకీ- సలీమా టెటె, అభిషేక్, సంజయ్, జర్మన్‌ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్
- పారా ఆర్చరీ- రాకేశ్ కుమార్
- పారా అథ్లెట్స్- ప్రీతి పాల్, జీవాంజీ దీప్తి, అజీత్ సింగ్, సచిన్ సర్జేరావ్ ఖిలారీ, ధరమ్‌బీర్, ప్రణవ్ సూర్మ, హొకాటో సెమా, సిమ్రాన్, నవ్‌దీప్



- పారా బ్యాడ్మింటన్- నితేష్ కుమార్, తులసిమతి మురుగేషన్, నిత్యశ్ర సుమతి శివన్, మనీషా రామ్‌దాస్
- పారా జుడో- కపిల్ పర్మార్
- పారా షూటింగ్- మోనా అగర్వాల్, రుబీనా ఫ్రాన్సిస్
- షూటింగ్- స్వప్నిల్ సురేశ్ కుసాలే, సరబ్‌జోత్ సింగ్
- స్క్వాష్- అభయ్ సింగ్
- స్విమ్మింగ్- సజన్ ప్రకాశ్
- రెజ్లింగ్- అమన్

**అర్జున అవార్డ్స్(జీవనకాల సాఫల్య)**

- సుచసింగ్- అథ్లెటిక్స్
- మురళీకాంత్ రాజారామ్ పేట్కర్- పారా స్విమ్మింగ్

**ద్రోణాచార్య అవార్డ్ ఔట్ స్టాండింగ్ క్యాటగిరీ (రెగ్యులర్)**

- సుభాష్ రాణా, దీపాలీ దేశ్ పాండే, సందీప్ సంగవాన్

**జీవనకాల సాఫల్య పురస్కారం**

- మురళీధరన్, అర్మాండో అగ్నెలో కొలాకో

**బుమ్రా రికార్డ్**

- బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా కొత్త రికార్డ్‌ను నెలకొల్పాడు. భారత్ తరఫున టెస్ట్ క్రికెట్లో అందరికంటే వేగంగా 200 వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్రను సృష్టించాడు. ఇప్పటి వరకు షమీ పేరిట ఉన్న రికార్డ్‌ను బద్దలు కొట్టాడు.

**సచిన్ టెండూల్కర్**

- మెల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ సభ్యత్వాన్ని ప్రముఖ స్టార్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ పొందాడు. ఆ బోర్డ్ చేసిన ప్రతిపాదనను సచిన్ అంగీకరించాడు.

**కోనేరు హంపి**

- వరల్డ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను కోనేరు హంపి గెలుచుకుంది. తుదిపోరులో ఇరీన్ సుకందర్ (ఇండోనేషియా)ను ఓడించింది.

**హ్యాండ్ బాల్**

- జాతీయ పురుషుల హ్యాండ్ బాల్ టైటిల్‌ను కేరళ గెలుచుకుంది. తుదిపోరులో ఆ జట్టు చండీఘర్‌ను ఓడించింది.

**బ్యాడ్మింటన్ ఓపెన్**

- కింగ్ కప్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఓపెన్ 2024లో భారత్‌కు చెందిన లక్ష్యసేన్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్ లో లక్ష్యసేన్ సెమీ ఫైనల్ వరకు చేరిన సంగతి తెలిసిందే. అతడు ఈ క్రీడలో సెమీ ఫైనల్‌కు వెళ్లిన తొలి భారతీయుడు.



## వార్తల్లో వ్యక్తులు

**భువనేష్ కుమార్**

- యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సీఈవోగా భువనేష్ కుమార్ నియమితులయ్యారు.

**మైఖేలి కవెలశ్విలీ**

- జార్జియా నూతన అధ్యక్షుడిగా మైఖేలి కవెలశ్విలీ ఎన్నికయ్యారు.

**కామ్యా కార్తికేయన్**



- ముంబయిలోని నేవీ చిల్డ్రన్ స్కూల్‌కు చెందిన 17 సంవత్సరాల కామ్యా కార్తికేయన్ సెవన్ సమ్మిట్ ఛాలెంజ్‌ను పూర్తి చేసింది. ప్రపంచంలోని ఏడు ఖండాల్లో ఎత్తయిన పర్వతాలను అధిరోహించడమే ఈ ఛాలెంజ్. దీన్ని పూర్తి చేసిన ప్రపంచంలో అతిచిన్న వయస్కురాలిగా ఆమె చరిత్ర సృష్టించింది.

**ఐసాకే వలు ఎకే**

- టోంగా నూతన ప్రధానిగా ఐసాకే వలు ఎకేను ఆ దేశ పార్లమెంట్ ఎన్నుకుంది.

వి. రాజేంద్రశర్మ
ఫ్యాకల్టీ
9849212411

